sahanamvande.com

epaper.sahanamvande.com

సహనం వందే

హైదరాబాద్ | 10-09-2026 గురువారం | సంపుటి-02 సంచిక : 150 EDITOR: ROHINI



ప్రధాని జీతం... షాకింగ్ నిజం!

అత్యంత తక్కువ జీతం మన ప్రధానిదే

- నెలకు 2 లక్షల కూడా అందుకోని మోడీ
- సింగపూర్ ప్రధాని జీతం రూ. 2.24 కోట్లు
- ట్రంప్ జీతం కన్నా సింగపూర్ పీఎంకే ఎక్కువ

దేశాన్ని నడిపించే పెద్దలకు జీతం ఎంత ఉంటుందనేది ఎప్పుడైనా ఆలోచించారా? సాధారణ ఉద్యోగాలకైతే టార్గెట్లు, ప్రమోషన్లు ఉంటాయి కానీ, దేశ ప్రధాని అయితే వాళ్ళే బాసులు కదా, మరి వాళ్ళ జీతాలు ఎవరు డిసైడ్ చేస్తారు? అసలు ప్రపంచంలోనే అత్యధిక వేతనం తీసుకుంటున్న ఆ దేశాధినేత ఎవరనుకుంటున్నారు? అమెరికా అధ్యక్షుడా లేక మన దేశ ప్రధాని మోదీనా?

- సహనం వందే, హైదరాబాద్

మనలో చాలా మందికి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశమైన అమెరికా అధ్యక్షుడికే అత్యధిక వేతనం ఉంటుందనే అపోహ ఉంటుంది. కానీ ట్రంప్ కంటే ఎక్కువగా సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ జీతం నాలుగు రెట్లు అధికం. నెలవారీగా అక్షరాలా 2 కోట్ల 24 లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్నారు. ప్రపంచంలోనే అత్యధిక వేతనం అందుకునే ప్రభుత్వ అధినేతగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారు.

సింగపూర్ ప్రధానికి ఎందుకు ఎక్కువ జీతం?

సింగపూర్ దేశం ప్రభుత్వ పెద్దలకు అంత భారీ మొత్తంలో వేతనాలు ఎందుకు ఇస్తుంది అనే ప్రశ్న సహజంగానే వస్తుంది. రాజకీయాల్లోకి, ప్రభుత్వ సేవలోకి అత్యుత్తమ ప్రైవేట్ రంగ ప్రతిభను ఆకర్షించడమే దీని ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా నాయకులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసి, దేశంలో అవినీతిని పూర్తిగా అణచివేయడానికి ఇది ఒక బలమైన వ్యూహమని ఆ దేశం నమ్ముతుంది.

ట్రంప్ జీతం 30 లక్షలు...

ప్రపంచంలోని మిగతా అగ్రరాజ్యాల అధ్యక్షులు, ప్రధాన మంత్రుల నెలవారీ వేతనాలను పరిశీలిస్తే... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నెలవారీ జీతం 29 లక్షల 33 వేల రూపాయలు మాత్రమే. అదేవిధంగా ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ నెలవారీ జీతం సుమారు 28 లక్షల 58 వేల రూపాయలు ఉండగా, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ సోల్జ్ నెలవారీ జీతం 27 లక్షల 16 వేల రూపాయలుగా ఉంది. బ్రిటన్ ప్రధాన మంత్రి నెలవారీ జీతం సుమారు 16 లక్షలు ఉంది.

మోడీ జీతమే తక్కువ...

మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అందుకుంటున్న నెలవారీ జీతం వివరాలు చూస్తే చాలా మందికి ఆశ్చర్యం కలుగుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ నెలవారీ జీతం కేవలం 1 లక్షా 80 వేల రూపాయలు మాత్రమే. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్నప్పటికీ, మన దేశ ప్రధాని తీసుకునే వేతనం అత్యంత సాధారణంగా ఉండటం గమనించదగ్గ విషయం. ఒక సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే మన ప్రధాని జీతం తక్కువ ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. సింగపూర్ లాంటి దేశాలు కోట్లలో జీతాలిచ్చి అవినీతిని అరికట్టాలని చూస్తుంటే, మన దేశంలో మాత్రం సాదాసీదా జీవన శైలితోనే అద్భుతాలు సృష్టిస్తున్నారు నాయకులు. ఇందులో ఏ విధానం సరైనదో కాలమే నిర్ణయించాలి.

బ్రహ్మరాతను మారుస్తున్న ఏఐ

సొంత కోడ్ రాస్తూ తలరాత మారుస్తున్న ఏఐ

- యంత్రాల చేతిలో మానవుడి మరణశాసనం
- చాట్ జీపీటీ సంస్థ పరిశోధకుడి హెచ్చరిక
- ఆంత్రోపిక్ సంస్థకు రాజీనామాతో సంచలనం
- సూపర్ ఇంటెలిజెన్స్ వ్యవస్థలతో ప్రమాదం
- సైబర్ వార్, ప్రాణాంతక వైరస్ లను సృష్టి
- అణుబాంబును మించి ఏఐ ముప్పు
- అదుపుతప్పిన ఏఐ రాక్షసుడు

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'రోబో' సినిమాలో చిట్టి అనే సైంటిఫిక్ రోబో తనను సృష్టించిన డాక్టర్ వసీకరన్ మాట వినకుండా చివరికి అతనిపైనే ఎలా తిరగబడిందో మనందరికీ గుర్తుండే ఉంటుంది. సినిమా కాబట్టి అప్పట్లో అంతా సరదాగా చూసి వదిలేశాం. కానీ, ఇప్పుడు నిజ జీవితంలోనూ సరిగ్గా అలాంటి భయానక పరిణామమే మన కళ్ల ముందు ఆవిష్కృతమవుతోంది.

- సహనం వందే, హైదరాబాద్

గతంలో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అణుబాంబును కనిపెట్టినప్పుడు ప్రపంచం ఎంత భయపడిం దో, ఇప్పుడు ఏఐ విషయంలో అంతకంటే వంద రెట్లు ఎక్కువ ప్రమాదం ముంచుకొస్తోం దని నిపుణులు తీవ్రం గా హెచ్చరిస్తున్నారు. అణుబాంబుకు ఒక భౌతిక రూపం ఉంటుంది. దాన్ని ఎక్కడ దాచాలో, ఎక్కడ వాడాలో మనుషుల నియంత్రణలో ఉంటుంది. కానీ ఏఐ అలా కాదు. ఇది ప్రపంచంలోని ప్రతి నెట్‌వర్క్‌లోకి చొరబడి అదృశ్య శక్తిలా తయార వుతుంది. ఆంత్రోపిక్ సంస్థలో రీసెర్చర్‌గా పనిచేసి ఈ పెను ముప్పును ముందే పసిగట్టి రాజీనామా చేసిన ఆ నిపుణుడు ఇదే అసలు నిజం బయటపెట్టారు.

సొంత అల్గారిథమ్‌ల తయారు...

మానవ నియంత్రణ లేని సూపర్ ఇంటెలిజెన్స్ వ్యవస్థలు వేగంగా తయారవుతున్నాయి. సాధారణంగా సాఫ్ట్‌వేర్ అనేది మనుషులు రాసిన కోడ్ ప్రకారమే నడుస్తుంది. కానీ ఈ కొత్తతరం ఏఐ మోడల్స్ తమకు తాముగా ఆలోచించి కొత్త కోడ్‌ను సృష్టించుకోగలవు. డెవలపర్లు కంట్రోల్ చేయాలన్నా కూడా సాధ్యం కాని రీతిలో ఇవి తమ సొంత అల్గారిథమ్‌లను డెవలప్ చేసుకుంటున్నాయి. ఒకసారి సిస్టమ్స్ మన అదుపు దాటిపోయాయంటే, వాటిని ఆఫ్ చేయడానికి ప్రయత్నించినా అవి తిరగబడే స్థాయికి చేరుకుంటాయి.

సైబర్ యుద్ధాల భయం...

ఎంతో భయంకరమైన సైబర్ యుద్ధాలు, అత్యంత ప్రమాదకరమైన వైరస్‌ల తయారీ వంటి వాటిని ఏఐ స్వయంగా తనంత తానుగా సృష్టించుకునే స్థాయికి ఎదిగిపోతుంది. భవిష్యత్తులో దేశాల మధ్య జరిగే యుద్ధాలు సరిహద్దుల్లో సైనికులతో జరగవు. పూర్తిగా ఏఐ సృష్టించే ప్రాణాంతక సైబర్ అటాక్స్‌తోనే జరుగుతాయి. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను క్షణాల్లో కుప్పకూల్చడానికి, కీలకమైన పవర్ గ్రిడ్లను జామ్ చేయడానికి ఈ సిస్టమ్స్ సులభంగా ఉపయోగిస్తారు. మానవ వైద్యానికి అంతుచిక్కని అత్యంత ప్రమాదకరమైన వైరస్‌లను లేబొరేటరీల్లో డిజైన్ చేయడంలో ఏఐ తన మేధస్సును విపరీతంగా వాడేస్తోంది.

మనుషులను మించిన ఏఐ మేధస్సు...

ఏఐ టూల్స్ కేవలం మన పనులను ఈజీ చేయడం వరకే పరిమితం కాలేదు. ఇవి మనుషులను మించిన మేధస్సుతో సొంత నిర్ణయాలు తీసుకుంటున్నాయి. మనం ఊహించని వేగంతో సమాచారాన్ని విశ్లేషించే ఈ యంత్రాలు, మనుషుల బలహీనతలను సైతం ఇట్టే కనిపెట్టగలవు. ఒకసారి ఇవి మానవ జాతిని తమకు అడ్డుగా భావిస్తే, మనుషులను ఎలా అంతం చేయాలనే వ్యూహాలను కూడా క్షణాల్లో రచించగలవు. రోబో సినిమా ఫిక్షన్ అనుకుంటే పొరబడినట్లే, అదే కథ ఇప్పుడు నిజజీవితంలో కళ్ల ముందు ఆవిష్కృతమవుతోంది.

చాట్‌జీపీటీ టైమ్ మెషీన్

కాలం వెనక్కి... నేటి ఫోటోలు నాటి జిగేల్!

- ఒక్క ప్రాంప్ట్‌తో 1980ల నాటి వింటేజ్ చిత్రం
- ఇప్పటి మీ ఫోటోని గతానికి తీసుకెళ్లండి
- విభిన్న స్టైల్స్‌ను ఎంచుకునే అవకాశం

మీ స్కూల్ రోజుల్లోని బ్లాక్ అండ్ వైట్ లేదా పాత కాలపు ఫోటోలను చూసి ఎప్పుడైనా మురిసిపోయారా? అచ్చు అలానే ఇప్పుడు మీ లేటెస్ట్ సెల్ఫీని కూడా 1980ల నాటి నాస్టాల్జిక్ వింటేజ్ ఫోటోలా మార్చేసుకోవచ్చంటే నమ్ముతారా? ఇప్పుడు టెక్నాలజీ మాయాజాలంతో చాట్‌జీపీటీ సరికొత్త టైమ్ మెషీన్‌లా పనిచేస్తూ మనల్ని గతంట్లోకి తీసుకువెళ్తోంది. ఒక్క చిన్న ప్రాంప్ట్ ఇస్తే ఈ అద్భుతం సాధ్యమవుతుంది. - సహనం వందే, హైదరాబాద్



వింటేజ్ స్టైల్ ఫోటోలకు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉంది. ఆ కాలపు జ్ఞాపకాలను, నాటి వాతావరణాన్ని రీక్రియేట్ చేయాలని చాలా మంది కోరుకుంటారు. సరిగ్గా ఇలాంటి ఆసక్తి ఉన్నవారి కోసమే చాట్‌జీపీటీ ఒక అద్భుతమైన ఫీచర్‌ను అందిస్తోంది. మనం ఎడిట్ చేయదలుచుకున్న అసలు ఫోటోను చాట్‌జీపీటీలోకి అప్‌లోడ్ చేసి, తగిన ప్రాంప్ట్ ఇస్తే చాలు. అది మన ముఖాన్ని, ఫీచర్లను యథాతథంగా ఉంచుతూ బ్యాక్‌గ్రౌండ్, స్టైలింగ్‌ను పూర్తిగా మార్చేస్తుంది.

ఈ ప్రాసెస్ చాలా సింపుల్...

ఈ ప్రాసెస్ చాలా సింపుల్‌గా ఉంటుంది. మొదట మన దగ్గర ఉన్న సాధారణ ఫోటోను చాట్‌జీపీటీకి ఇవ్వాలి. ఆ తర్వాత దానికి 1980ల నాటి స్టైల్‌కు తగిన ప్రాంప్ట్ ఇస్తూ, మనకు నచ్చిన థీమ్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. ఉదాహరణకు పెళ్లి పిక్చర్ కావాలా లేక వింటేజ్ మ్యాగజైన్ షూట్ కావాలా అనేది మన ఇష్టం. చాట్‌జీపీటీ ఆ ఇమేజ్‌ని ఎడిట్ చేసి మన ముందుకు తెస్తుంది. ఒకవేళ ఆ అవుట్‌పుట్ నచ్చకపోతే, మనకు కావాల్సిన చిన్నచిన్న మార్పులను కూడా మళ్లీ ప్రాంప్ట్స్ ద్వారా సరిదిద్దుకోవచ్చు.

అచ్చం 80ల నాటి వాతావరణం...

ఒకవేళ మీకు అప్పటి టాలీవుడ్ సినిమాల వైబ్స్ ఇష్టమైతే ఆ స్టైల్ పోర్ట్రెయిట్‌ను కూడా ట్రై చేయవచ్చు. అచ్చం 1980ల నాటి టాలీవుడ్ స్టూడియో పోర్ట్రెయిట్ లాగా మీ ఫోటో మారిపోతుంది. పీరియడ్-అప్రాప్రియేట్ ఇండియన్ క్లోథింగ్, ప్రత్యేకమైన హెయిర్‌స్టైల్ ఈ ప్రాంప్ట్ ద్వారా సాధ్యమవుతాయి. వార్మ్ స్టూడియో లైటింగ్, సాఫ్ట్ ఫోకస్ వల్ల ఫోటో చూసేందుకు అచ్చం ఆ కాలంలో తీసిన రియల్ పిక్చర్‌లాగే భ్రమ కల్పిస్తుంది.

అలనాటి సినీతారలా...

అలనాటి సినీతారలా గ్లామరస్‌గా మారిపోవాలని కలలు కనేవారికి మరొక ఆప్షన్ కూడా ఉంది. వాల్యూమినస్ 1980ల హెయిర్‌స్టైల్, రంగుల చీర, స్టేట్‌మెంట్ జ్యువెలరీతో మిమ్మల్ని మురిపిస్తుంది. క్లాసిక్ ఇండియన్ స్టూడియో సెట్టింగ్‌లో వార్మ్ లైటింగ్‌తో కూడిన ఆ లుక్ చూడ్డానికి మహాద్భుతంగా ఉంటుంది. మీ ముఖం సహజంగానే కనిపిస్తూనే, చుట్టూ ఉన్న వాతావరణం మొత్తం గతాన్ని గుర్తుచేసేలా మారుతుంది.

ఆ కాలం నాటి పెళ్లి ఫోటో...

ఇక కుటుంబంలో ఎవరిదైనా పెళ్లి ఫోటో ఆ కాలం నాటి స్టైల్‌లో ఎలా ఉంటుందో చూడాలనిపిస్తే ఈ ట్రిక్ చక్కగా పనిచేస్తుంది. 1980లలో జరిగిన ఇండియన్ వెడ్డింగ్ వాతావరణాన్ని ఇది పూర్తిగా రీక్రియేట్ చేస్తుంది. అందరి ముఖాలు స్పష్టంగా కనిపిస్తూనే దుస్తులు, ఆభరణాలు, అలంకరణలు అన్నీ పాత కాలపు పెళ్లిళ్లను తలపిస్తాయి. అనలాగ్ ఫిల్మ్ గ్రేయిన్, పాత ఫ్యామిలీ ఫోటోల ఉండే ఆ చిన్నపాటి ఇంపెక్ట్ లుక్ కూడా ఇందులో రియలిస్టిక్‌గా వస్తుంది.

అద్భుతమైన అనుభూతి...

గతం ఎప్పుడూ అందమైనదే. ఆ జ్ఞాపకాలను డిజిటల్ రూపంలో ఇలా రీక్రియేట్ చేసుకోవడం నిజంగా ఒక అద్భుతమైన అనుభూతి. మీరు కూడా మీ మొబైల్‌లో ట్రై చేసి మీ ఫోటోలను వింటేజ్ లుక్‌లోకి మార్చుకోండి. గతాన్ని వర్తమానంలోకి తెచ్చే ఈ టెక్నాలజీ మాయాజాలం చూస్తుంటే రాబోయే రోజుల్లో మరెన్ని వింతలు చూడాల్సి వస్తుందో అనిపిస్తుంది. టెక్నాలజీ అందించే ఈ చిన్న విన్యాసాన్ని ఎంజాయ్ చేస్తూ మీ ఫ్రెండ్స్‌తోనూ షేర్ చేసుకోండి.